ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ఎన్నికల పర్వం ఆరంభం

- మండలి ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

- తొలి రోజు దాఖలు కాని నామినేషన్లు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

శాసనమండలి ఎన్నికల పర్వం ఆరంభమైంది. ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలతో పాటు కర్నూలు జిల్లా స్థానిక సంస్థల శాసన మండలి స్థానాలకు నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. నామినేషన్ల స్వీకరణకు తొలి రోజైన గురువారం కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఒక్కరు కూడా నామినేషన్ దాఖలు చేయలేదు. మరో వైపు పశ్చిమ రాయలసీమ పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కర్నూలు జిల్లా అభ్యర్థులెవరకూ నామినేషన్ దాఖలు చేయలేదని జెసి రామసుందర్ రెడ్డి తెలిపారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్ రెడ్డి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పదవీ కాలం ముగుండటంతో ఆ రెండు స్థానాలకు ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే స్థానిక సంస్థల మండలి కోటా కింద కెఇ ప్రభాకర్ స్థానానికి కూడా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసేందుకు ఈ నెల 23 వరకు గడువు ఉంది. 24న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చేపట్టనున్నారు. 27 వరకు నామినేషన్ల ఉప సంహరణకు అవకాశం ఉంటుంది. అనంతరం బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు.

మార్చి 13న మండలి ఎన్నికలకు పోలింగ్ ప్రక్రియ చేపట్టనున్నారు. మార్చి 16న ఓట్ల లెక్కింపు నిర్వహించను న్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అనంతపురం జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్నారు. సహాయక ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా కర్నూలు, నంద్యాల జిల్లా అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి వ్యవహరిస్తున్నారు. కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.

వినోద కేంద్రంగా ఎగ్జిబిషన్

ఎస్ఎస్ అండర్ వాటర్ టన్నెల్ ఫిష్ ఎక్స్‌పో ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వినోదానికి, ఆట పట్టుకు కేంద్రంగా ఎస్-ఎస్ అండర్ వాటర్ టన్నెల్ ఫిష్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ నిలుస్తుందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్ ఖాన్ అన్నారు. బుధవారం రాత్రి ఆయన తన తండ్రి మోయిజ్ ఖాన్ వైసిపి నాయకులు కెవిసుబ్బారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేసిన వివిధ స్టాళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముజీబ్, సత్యం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో నిత్యం విధుల్లో, వ్యక్తిగత పనుల్లో మునిగితేలుతున్న ప్రజలకు మానసిక ప్రశాంతత కరువవుతోందని అన్నారు. అలాంటి వారికి ఆహ్లాదాన్ని వినోదాన్ని నింపడం కోసం ఎస్ఎస్ అండర్ వాటర్ టన్నెల్ ఫిష్ ఎక్సోపో ఎగ్జిబిషన్ వారు సరికొత్త కాన్సెప్టులతో ఏర్పాటు చేసిన నిర్వాహకుల కృషి అభినందనీయమన్నారు. ఎగ్జిబిషన్లో ప్రధానంగా రెండు వందల రకాలకు పైగా సముద్ర చేపలను ప్రదర్శనకు ఉంచారన్నారు. ఇది ఎగ్జిబిషన్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. వీటితోపాటు జాయింట్ వీలు, గుర్రపుస్వారీ, వివిధ రకాల ఆటలు, మహిళల ఆభరణాలు, గృహోపకరణాలు, తినుబండారాలు వివిధ ప్రాంతాల ప్రత్యేక తలతో కూడిన వస్తువులు ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. మరిన్ని కొత్త కాన్సెప్టులతో ఎగ్జిబిషన్లు కర్నూలు నగరంలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, సీనియర్ నాయకులు గడ్డం రామకృష్ణ, జిల్లా ఎస్‌స్ సెల్ ప్రధాన కార్యదర్శి రైల్వే ప్రసాద్, వైసిపి యువ నాయకులు ఫిరోజ్ ఖాన్, కార్పొరేటర్లు యూనిస్, ఫరాజ్ ఖాన్, షేక్ అహ్మద్, విజయలక్ష్మి, షాషావలి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ టిఎండి ఫిరోజ్ వైసిపి నాయకులు డాక్టర్ రేహాన్, మోయిన్, హకీం, ఖాదర్, రియాజ్‌బాబా, షేక్షావలి పాల్గొన్నారు.

నాగరాజు గెలుపునకు

ప్రజాసంఘాల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిడిఎఫ్ బలపచిన పోతుల నాగరాజు గెలుపును కాంక్షిస్తూ గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. కర్నూలు నగరంలోని ఇందిరాగాంధీ నగర్, సీతారాంనగర్, బళ్లారి చౌరస్తా సచివాలయాలు, మార్కెట్ యార్డ్ కార్యాలయాలు, సిటీ అర్బన్ హెల్త్ సెంటర్ తదితర కార్యాలయాల్లో పిడిఎఫ్ బలపరిచిన పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, జిల్లా నాయకులు రాముడు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, నగర కార్యదర్శి హుస్సేన్‌బాష ప్రచారం నిర్వహించారు. శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలు, విద్య, వైద్య రంగాలకు సంబంధించిన అంశాలు, ప్రజల సమస్యలు ప్రజా సంఘాలు చేసే ఆందోళనలకు మద్దతుగా మాట్లాడుతున్నారని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులపై నిర్బంధం భారీగా పెరిగిందని, ఇలాంటి తరుణంలో పిడిఎఫ్ బలపరిచిన పోతుల నాగరాజు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి లాంటి వ్యక్తులు శాసనమండలిలోకి వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. పట్టభద్రులు పోతుల నాగరాజుకు, ఉపాధ్యాయులు కత్తినరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

పిడిఎఫ్ బలపచిన పోతుల నాగరాజు గెలుపును కాంక్షిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. . వెనుబడిన ప్రాంతాలు అభివృద్ధి, నిరక్షరాస్యత, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పోతుల నాగరాజును గెలిపించాలని సిఐటియు, సోషల్ మీడియా, రజకసంఘాల నాయకులు వికాస్ హైస్కూలు ఉపాధ్యాయులకు కోరారు. మేధావులు, ఉపాధ్యాయులు కోసం ఏర్పాటు చేసిన శాసన మండలిలో నేడు రాజకీయా పార్టీలు తమ నాయకులను అభ్యర్థులను గెలిపించుకొనటానికి అడ్డదారులు వెతుకుంటున్నారన్నారు. అలాంటి వారిని ఓడించాల్సిన అవరం ఉందన్నారు. జిల్లాలోని కోసిగి అక్షరాస్యతలో దేశములోనే దిగువ స్థానములో ఉందని,విద్య, వైద్యం కరువులతో ప్రజలు బాధపడుతుంటే పిడిఎఫ్ ఏమ్మెల్సీ లు శాసన మండలిలో ప్రజల పక్షాన తమ వాణిని వినిపిస్తారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు వ్యతిరేకంగా గళ మెత్తుతూ నిస్వార్థంగా పని చేసారని, వారి బాటలోనే ప్రజా సమస్యల పరిస్కారం కోసం నిత్యం గళం వినిపించే పోతుల నాగరాజు కు మొదటి ప్రాధన్యత ఓటు వేసి,వేయించి గెలిపించాలని అన్నారు. ఈ ప్రచారంలో సిఐటియు నాయకురాలు ఉమాదేవి,సోషల్ మీడియా నాయకులు ఎల్లగువేర, వి.వెంకటేశ్వర్లు, రజకసంఘం నాయకులు శేషాద్రి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోతుల నాగరాజును గెలిపించాలని ప్రచారం చేస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, జిల్లా నాయకులు రాముడు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, నగర కార్యదర్శి హుస్సేన్‌బాష

పోతుల నాగరాజును గెలిపించాలని ప్రచారం చేస్తున్న నాయకులు

మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ, నాయకులు

పప్పు శనగకు మద్దతు ధర ఇవ్వాలి

- మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మండల కేంద్రాల్లోనే పప్పు శనగ కొనుగోడు కేంద్రాలను ఏర్పాటు చేసి, మద్దతు ధర కల్పించాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలో వందలాది ఎకరాల్లో పప్పు శనగ పంటను సాగు చేశారని ఈ సంవత్సరం ఖరీఫ్ లో వేసిన పంటలు బాగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పత్తి మొక్కజొన్న మిరప లాంటి పంటలు బాగా దెబ్బతిన్నాయన్నారు. రబిలో వేసిన పప్పుశనగ ముందుగా వేసినటువంటి పంట అకాలంగా వచ్చిన వర్షం వల్ల పంట దెబ్బతినిందను కొద్దిగా ఆలస్యంగా వేసిన పంట దిగుబడి అంతంత మాత్రమే వచ్చిందన్నారు. ఈ పంటలు కొనుగోలు చేయడానికి ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదన్నారు. గత సంవత్సరం కొనుగోలు కేంద్రంలో చాలా అవకతవకలు జరిగాయన్నారు. రకరకాల పేరుతో రైతులకు తక్కువ ధర ఇచ్చి సొమ్ము చేసుకున్న పరిస్థితి ఉందన్నారు. ఈ సంవత్సరం అలా జరగకుండా రైతులకు న్యాయమైన ధర ఇచ్చి ప్రతి గింజనుకొనుగోలు చేయడం కోసం వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, మండల సహాయ కార్యదర్శి ఎం మధు, మద్దిలేటి రామ్ మద్దిలేటి లింగన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మనువాదాన్ని మట్టుపెడుదాం : కెవిపిఎస్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భారతదేశ ప్రజల మధ్య వైశమ్యాలను సృష్టిస్తూ హక్కులను హరించాలని చూస్తున్న మనువాద, మత ఉన్మాదులు మనుస్మృతిని తిరిగి రాజ్యాంగంగా నెత్తినెత్తుకుంటూ రంకె లేస్తున్నారని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్ బాబు విమర్శించారు. కెవిపిఎస్ కర్నూలు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కర్నూలు నగరం లోని బుధవార పేటలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం, రాజ్యాంగ హక్కులను రక్షించుకుంటాం, మనుషుల మధ్య వైశమ్యాలను సృష్టించే మనువాదాన్ని మట్టు పెడతాం అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మనుస్మృతిని తిరిగి రాజ్యాంగంగా వర్ణిస్తూ ఆవిష్కరించబో తున్న కాపీలను వారు దగ్ధం చేశారు. కెవిపిఎస్ నగర ఉపాధ్యక్షులు డి.విజయమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎండి. ఆనంద్ బాబు, నగర కార్యదర్శి ఆంధ్ర.గురుస్వామి, నగర ఉపాధ్యక్షులు మారెల్ల విజయ్, ఎన్‌జి.కృష్ణ మాట్లాడారు. భారత రాజ్యాంగం దేశంలో ఉన్న ప్రజలందరికీ సమాన హక్కులను ప్రసాదిస్తే, మత ఉన్మాదులుగా, చాందస వాదులుగా ఉన్న ఆధిపత్య వర్గాలు భావ ప్రకటన స్వేచ్ఛ కూడా లేని పాత భారతదేశానికి ప్రజలను మళ్లించి బంధీఖానా చేసే విధంగా కుట్రలు పన్నుతున్నారన్నారు. అందులో భాగంగానే హైదరాబాద్‌లో మనుస్మృతిని రాజ్యాంగంగా పేర్కొంటూ అట్టహాసంగా పుస్తకాన్ని ఓపెన్ చేసే ప్రయత్నం చేస్తున్నార న్నారు. ఎక్కడ ఇలాంటి ప్రయత్నాలు జరిగినా ప్రభుత్వాలు జోక్యం చేసుకొని అలాంటి ఉన్మాదులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతు త్వాన్ని, లౌకిక వాదాన్ని నేర్పే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నగర నాయకు లు రాణాప్రతాప్, లక్ష్మి, ప్రదీప్, చింటు, కళ్యాణ్, మహేష్, మురళి, ప్రసాద్, నరసప్ప పాల్గొన్నారు.

మనుస్మృతిని తిరిగి రాజ్యాంగంగా వర్ణిస్తూ ఆవిష్కరించబోతున్న కాపీలను దహనం చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

నూనత కమిటీతో అధ్యక్షులు జయరాజ్ తదితరులు

యుటిఎఫ్ కర్నూల మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్

యుటిఎఫ్ కర్నూలు మండలం అధ్యక్షులుగా రాఘవేంద్ర ,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం కర్నూలు జిల్లా పరిషత్ మండల కేంద్రంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా జిల్లా గౌరవ అధ్యక్షులు మారెప్ప, పరిశీలకులుగా జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్ ,ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజ్ , జిల్లా కోశాధికారి హేమంత్ , జిల్లా కార్యదర్శి నవీన్ పాటి జిల్లా సీనియర్ నాయకులు యెహోషువ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు రావలసిన పిఎఫ్, ఎపిజిఎల్ఐసి , పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావల్సిన రకాల ఆర్థిక చెల్లింపులు త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కర్నూలు మండలం నూతన కమిటీగౌరవ అధ్యక్షులు ప్రమీల, అధ్యక్షులు రఘునాథ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారిగా రవీంద్ర, సహాధ్యక్షులు విజయ సౌదామనిలను ఎన్నుకున్నారు.

మా సహకారం ఎప్పుడూ ఉంటుంది

టిడిపి కర్నూలు ఇంచార్జి టిజి.భరత్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్



కర్నూలు నగరం లో అభివృద్ధి కార్యక్రమాలకు మా టిజివి సంస్థల తరుపున ఎప్పుడైనా సహాయ సహకారాలు అందిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి టిజి భరత్ అన్నారు. గురువారం నగరం లోని 25వ వార్డు పరిధిలోని బిర్లాగడ్డలో శివసాయి రామాంజనేయస్వామి దేవాలయంలో బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయగోపురం, గుడి ప్రాంగణం, ముఖద్వారంతో పాటు ఆర్చ్‌కు పెయింటింగ్ పనుల కోసం టిజివి సంస్థల నుండి రూ. 2,50,000 విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ మంచి కార్యక్రమంలో భాగమవ్వడం సంతోషంగా ఉందన్నారు. కర్నూలు నగరంలోని దేవాలయాలు, చర్చిలు, మసీదులకు తమ టిజివి సంస్థల తరుపున అవసరమైన సహకారం అందిస్తూనే ఉంటామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మద్దిలేటి, మధు, సత్యరాజు, సీనియర్ నేతలు నాగరాజుయాదవ్, గున్నామార్క్, వార్డు ఇంచార్జి రాజశేఖర్ యాదవ్, మహేష్, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురికి వీక్లీ బెస్ట్ పెర్ఫార్మెన్స్ పత్రాలు

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్ : జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు పోలీసులకు వీక్లీ బెస్ట్ పెర్ఫార్మెన్స్‌ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్‌పి సిద్ధార్థ కౌశల్ గురువారం అందజేశారు. ఎస్‌పి మాట్లాడుతూ తాను జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టినప్పటినుండి పోలీసుల్లో సాంకేతిక వినియోగం పట్ల అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని కేసుల దర్యాప్తుల్లో కొత్త ఒరవడిని చూపుతున్నారన్నారు. జిల్లాలో పలు స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ ప్రతి పనిలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లకు వీక్లీ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ప్రశంసా పత్రాలను అందజేశారమని అన్నారు. వారిలో పెద్ద తుంబలం కానిస్టేబుల్ ఎన్.వెంకటేష్‌నాయక్, ఆదోనివన్‌టౌన్ కానిస్టేబుల్ ఎం.వెంకటేశులు, కోసిగి హెడ్ కానిస్టేబుల్ జె.మల్లికార్జున, కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ కానిస్టేబుల్ ఎం.వెంకటరమణ, ఆదోని ట్రాఫిక్ ఎఎస్ఐ ఆర్.లక్ష్మన్న, పెద్దకడబూరు కానిస్టేబుల్ ఎం.పెద్దయ్య, చిప్పగిరి కానిస్టేబుల్ బి.భాస్కర్ ఉన్నారు.

ప్రశంసా పత్రాలను అందుకున్న పోలీసులతో ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

రాష్ట్ర అధ్యక్షుడు సుభాన్‌కు విరాళం అందజేస్తున్న అవాజ్ కమిటీ నాయకులు

భూకంప బాధితులకు అవాజ్ కమిటీ విరాళం

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ లోని మూడు మజీద్‌లలో గత శుక్రవారం సిరియా, టర్కి భూకంప బాధితులకు బెళగల్ అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో రూ రూ.12800 విరాళం సేకరించారు. అవాజ్ కమిటీ మండల అధ్యక్షులు ఎస్ ఎమ్ బాషా సమక్షంలో సేకరించిన మొత్తాన్ని రాష్ట్ర అవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్‌ఎ.సుభాన్, ప్రాంతీయ నాయకులు గఫూర్‌లకు అందజేశారు. సర్వం కోల్పోయిన సిరియా, టర్కి దేశాలను మన వంతు సహయారం అందించి మానవ దృక్పథం చాటాలని రాష్ట్ర నాయకులు మీడియాలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి భూకంప బాధితులకు సాయం చేయాలని కోరారు.

మున్సిపల్ కార్మికులకు ఫేస్ యాప్ హాజరు వద్దు

ప్రజాశక్తి-సి బెళగల్

మున్సిపల్ కార్మికులకు పేస్ యాప్ హాజరు విధానాన్ని రద్దు చేయాలని గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ జుల్పాల వెంకటేశ్వర్లకు వినత పత్రం అందించారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు జిఒఎంఎస్ నెంబర్ 159 తెచ్చి కొత్తగా ఫేస్ యాప్ హాజరు విధానాన్ని అమలు చేస్తుందని, ఈ ఫేస్ యాప్ హాజరు విధానం వలన మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సొంతగా ఫోటోలు దిగి ప్రభుత్వం తయారుచేసిన యాప్‌లో హాజరు పంపించాలని, ఒకవేళ ఫోటో సరిగా రాకపోతే ఆరోజు కార్మికుడు పనిచేసిన హాజరు పడకపోగా జీవితంలో కోత విధిస్తారని అత్యధిక మంది మున్సిపల్ కార్మికులు చదువు రాని వారు ఉన్నారని అన్నారు. ఫేస్ యాప్ హాజరు విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత హాజరు విధానాన్ని కొనసాగించాలన్నారు. 2022 జూలై 11 నుండి 15 వరకు జరిగిన మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని సాధారణంగా మృతి చెందిన పారిశుధ్య కార్మికుల కుటుంబానికి రెండు లక్షలు, ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబానికి రూ.5 లక్షల ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయడం లేదన్నారు. వెంటనే అమలు చేయాలని మున్సిపల్ కార్మికులు పెండింగులో ఉన్న నాలుగు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని ఇఎస్ఐ కార్డులు వెంటనే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మనోహరమ్మ, నాగమణి, దానమన్న, గోపాల్, వెంకటేశ్వరమ్మ, అచ్చమ్మ గ్రేస్ అమ్మ, రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రాధాన్యత పనులు పూర్తి కావాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రాధాన్యత పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విజయవాడ నుండి జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కేంద్రం నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి అప్పలకొండ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని పేర్కొన్నారు. టెన్త్ లో ప్రభుత్వ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగులో ఉన్న పనులన్నీ త్వరగా పూర్తయ్యేలా దృష్టి సారించాలని కోరారు.

ఇంటర్ విద్యార్థులకు పర్యావరణ పరీక్ష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యా ర్థులకు పర్యావరణ పరిరక్షణ పరీక్షను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆర్ఐఒ ఎస్‌విఎస్ గురువయ్య శెట్టి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో మొత్తం 33,773 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతారన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటకు వరకు పరీక్ష జరుగు తుందన్నారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మెయిన్ పరీక్షలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గ్రూప్ 2 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మెయిన్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని డిఆర్ఒ నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం తన చాంబర్లో పరీక్ష నిర్వహణపై అధికారులతో సమీక్ష చేపట్టారు. కర్నూలు నగర శివారులోని కెవి సుబ్బారెడ్డి కాలేజీలో జరిగే ఆన్‌లైన్ కంప్యూటర్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ పరీక్షకు మొత్తం 185 మంది అభ్యర్థులు హాజరవుతారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా పరీక్షల ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

హత్యాయత్నం కేసులో అదుపులోకి నిందితుడు

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

ఇటీవల కల్లూరు చెన్నమ్మ సర్కిల్ సమీపంలో ఓ ప్రైవేటు హాస్పిటల్ వద్ద చోటు చేసుకున్న హత్యాయత్నం కేసులో భాగంగా షరీన్ నగర్ కు చెందిన నిందితుడు ఎరుకల శివ కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో స్వచ్ఛందంగా లొంగిపోయినట్లు బంధువులు పేర్కొన్నారు. కోడి వ్యర్థాల వ్యాపారంలో ఇరు గ్రూపుల మధ్య తలెత్తిన వివాదంలో ఇటీవల ఎరుకల శివ అనే వ్యక్తి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తనయుడు శివ నరసింహారెడ్డికి వ్యక్తిగత సహాయకుడిగా పనిచేస్తున్న గిరి అనే వ్యక్తిపై దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దాడికి గురైన వ్యక్తి గిరి హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ కోలుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఇటీవలే కేసు నమోదయింది. పోలీసులు నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్న నేపథ్యంలో సదరు నిందితుడు గురువారం స్టేషన్లో లొంగిపోయినట్లు నిందితుని సమీప బంధువులు పేర్కొంటున్నారు. ఇదే విషయాన్ని నాలుగో పట్టణ ఎస్ఐ రామయ్యను వివరణ కోరగా నిందితుడు తమ వద్ద లొంగిపోలేదని, అరెస్టు చేయలేదని చెప్పారు.

ప్రలోభ పెట్టేందుకే ..
ఆర్‌జెడి సమావేశం

విద్యార్థి సంఘ నాయకులను ఈడ్చుకుంటూ వెళుతున్న పోలీసులు

ఉపాధ్యాయులను సమావేశ హాల్ వద్ద ఉద్రిక్తత - సమావేశాన్ని అడ్డుకున్న విద్యార్థి సంఘాలు

ప్రజాశక్తి - ఆదోని

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉపాధ్యాయులను ప్రలోభ పెట్టేందుకే రాష్ట్ర ఎస్ఇఆర్‌డి డైరెక్టర్, కడప ఆర్‌జెడి డాక్టర్ బి.ప్రతాపరెడ్డి సమావేశాలు నిర్వహిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకుల, ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. గురువారం నాడు ఆదోని డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆర్‌జెడి నిర్వహించిన సమావేశాన్ని ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, సిపిఐ నాయకులు అడ్డుకున్నారు. పట్టణంలోని డాక్టర్ జ్యోతిర్మయి డిగ్రీ కళాశాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పదో తరగతి పరీక్షలపై ఆర్‌జెడి సమావేశం ఏర్పాటు చేశారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అధికార పార్టీ అభ్యర్థులకు అనుకూలంగా ప్రచారం చేపట్టి ఉపాధ్యాయులకు ప్రలోభ పెట్టేందుకు ఆర్జెడి ప్రతాపరెడ్డి సమావేశం ఏర్పాటు చేశారని నాయకులు అక్కడికి చేరుకొని సమావేశాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసి హాల్లోకి దూసుకొచ్చారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, సిపిఐ నాయకులు సమావేశం హాల్లో బైఠాయించి నిరసన తెలిపారు. చాలాసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. డి.ఎస్.పి వినోద్ కుమార్, త్రి టౌన్ సిఐ శ్రీరామ్, వన్టౌన్ సిఐ విక్రమ్ సింహ చేరుకొని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి రంగన్న, జిల్లా ఉపాధ్యక్షులు షాబీర్ బాష, సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్ మరి కొంతమంది విద్యార్థి సంఘ నాయకులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అక్కడే కూర్చుని నినాదాలు చేస్తుండడంతో వారిని కాళ్లు, చేతులు పట్టుకుని విచక్షణ రహితంగా ఈడ్చుకుంటూ బయటికి తీసుకొచ్చి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి రంగన్న, జిల్లా ఉపాధ్యక్షుడు షాబీర్ బాష మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను తూట్లు పొడుస్తూ ఆర్‌జెడి ప్రతాపరెడ్డి వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ప్రచారానికి వచ్చారని ఆరోపించా రు. రాష్ట్ర ఉన్నతాధికారిగా ఉంటూ కిందిస్థాయి పోస్టులో ప్రభుత్వం ఆయన ను ఇన్చార్జిగా నియమిం చడంలో ఆంతర్యం ఏమిటని? ప్రశ్నించారు. కడప ఆర్జెడి వెంకటకృష్ణను బదిలీ చేసి ఆయన స్థానంలో ప్రతాపరెడ్డిని నియమించుకొని అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించు కునేందుకేనని అన్నారు. ఎన్నికల కమిషన్ ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

సిపిఎస్ రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రమాణ స్వీకారం చేస్తున్న యుటిఎఫ్ మండల నూతన కమిటీ

ప్రజాశక్తి - ఆదోని

ఎన్నికల సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన సీపీఎస్ రద్దు తదితర హామీలను నెరవేర్చాలని యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మున్సిపాల్ ఉన్నత పాఠశాలలో కౌతాళం మండల నూతన కమిటీని ఎన్నుకొని జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఎల్లప్ప, జీవిత ఎన్నికల అధికారి, పరిశీలకులుగా కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడారు. డుతూ ప్రతి నెల ఉద్యోగ, ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించాలని, అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

కౌతాళం యుటిఎఫ్ మండల నూతన కమిటీ

గౌరవాధ్యక్షులుగా జి శ్రీనివాసులు, సహాధ్యక్షులుగా మల్లికార్జున, విజయలక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా ప్రధాన కార్యదర్శిగా ఎం ఓంకార్, కోశాధికారిగా వైబి బసవరాజు, జిల్లా కౌన్సిలర్లుగా శ్రీనివాసులు, ఓంకార్, మంగరాజు, దేవేంద్ర బాబు, మండల కార్యదర్శులుగా అంబరీష్, లక్ష్మయ్య, చిన్నహుసేని, శాంభవి, నారాయణమ్మ, మహిళా కమిటీ కన్వీనర్‌గా అన్నపూర్ణ, అకడమిక్ విభాగం రామాంజినేయులు, సాంస్కృతిక విభాగం హుసేన్ బాష, ఆడిట్ కన్వీనర్ భాస్కర్, సీపీఎస్ కన్వీనర్‌గా కిషోర్‌లను ఎన్నుకున్నారు.

ఈ క్రాప్‌పై అవగాహ కల్పించండి : ఎడిఎ

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రతి రైతుకు ఈ క్రాపు, ఈ కేవైసీల నమోదుపై అర్థమయ్యే రీతిలో ఆర్‌బికె సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. గురువారం ఏవో ఆనంద్ ఆధ్వర్యంలో చిప్పగిరి వ్యవసాయ కార్యాలయంలో ఆర్.బి.కె సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో రబీ పంటలకు గాను 1700 రైతులు, 9 వేలు ఎకరాలు ఈ క్రాపు, ఈ కేవైసీ చేయించుకోలేద న్నారు. ఏఈఓ రమాదేవి, ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు శ్రీమఠం సర్వం సిద్ధం

ప్రజాశక్తి - మంత్రాలయం

స్థానిక పాత ఊరిలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ సుజాతాశంకర్ తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ శనివారం శివరాత్రి సందర్భంగా ఉదయం రుద్రాభిషేకం సాయంత్రం ఐదు గంటలకు పంచా మృతాభిషేకం ఆరు గంటలకు ఉత్సవాలు రాత్రి 8 గంటలకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, రాత్రి 10 గంటలకు శ్రీ దీప్తిచే భక్తి గీతాలు ఆలాపన, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో మహా రుద్రాభిషేకం నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం విశేష పుష్పాలతో అలం కరించి మహా మంగళారతులు సమర్పిస్తామని ఆలయం ప్రధాన అర్చకులు హంపయ్య స్వామి తెలిపారు. బఆలయానికి రంగుల తో పాటు దీపాలంకరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

మాటల మాయగాడికి దేహశుద్ధి

ప్రజాశక్తి - కౌతాళం

మాటలతో ప్రజలకు మోసం చేస్తున్న మాయగాడికి ప్రజలు దేహశుద్ధి చేసిన సంఘటన మండల కేంద్రమైన కౌతాళంలో గురువారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కౌతాళంలో ఇంటింటికి వెళ్లి భిక్షం అడుగుతూ కర్ణాటకలోని గుల్బర్గాకు చెందిన అమీనాబాద్ బీదర్ అను వ్యక్తి తాను ఇంట్లో సమస్యలకు పరిష్కార మార్గం చూపుతానని మాయ మాటలతో మోసం చేస్తున్న సంఘటన వెలుగులో వచ్చింది. రెండు రోజుల క్రితం ఒక మహిళకు మాయమాటలు చెప్పి కొంత నగదును తీసుకొని పరారి కావడంతో గురువారం స్థానికులు గుర్తించి కాలనీవాసులు దేహ శుద్ధి చేసి పోలీసులకు పట్టించారు. అనుమానిత వ్యక్తిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు.

ప్రశ్నించే వారిని పట్టభద్రులు ఎన్నుకోవాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - మంత్రాలయం

చట్ట సభల్లో సమస్యలపై ప్రశ్నించే వారినే పట్టభద్రులు ఎన్నుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు కోరారు. గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ శశిశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్ర, సర్వే డిప్యూటీ తహసీల్దార్ సరస్వతిలను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోతుల నాగరాజు బరిలో ఉన్నారని ఆయనకు పట్టభద్రులైన మీరు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట సిఐటియు మండల కార్యదర్శి జయరాజు నాయకులు ప్రాణేష్ తదితరులు పాల్గొన్నారు. **దేవనకొండ :** చట్టసభలలో సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకలను ఎన్నుకోవాలని ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ కారుమంచి, వామపక్షాల నాయకులు నరసారావు యూసుఫ్ అశోక్ అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయం కోసం దేవనకొండలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విస్తత ప్రచారం నిర్వహించారు. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ టీచర్స్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి,పోతుల నాగరాజు లకు మొదటి ప్రాధాన్యత ఓటును,వేసి వేయించి గెలిపించాలని కోరుతూ ఏఎస్ ఎఫ్, ఏఐఎఫ్ ఆధ్వర్యంలో దేవనకొండ పట్టణంలో పలు విద్యాసంస్థల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నెట్టేకల్, భాస్కర్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న వెంకటేశ్వర్లు, తదితరులు

ప్రచారం చేస్తున్న నాయకులు

ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ముఖ హాజరు జీవో నెంబర్ 159ని రద్దు చేయాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి రాముడు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఉరితాడుగా ఉన్న అప్కాస్ విధానం ద్వారా కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. ఎమ్మిగ నూరులో మున్సిపల్ కార్మికులు 8 మంది చనిపోయారని, కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వేతనాలలో కోత పెట్టడానికి ముఖ హాజరు పద్ధతిని, ఎఫ్‌ఆర్ఎస్ అంటే తీసుకువచ్చారన్నారు. ఈ విధానం ద్వారా కార్మికులు కార్మికులు ఇబ్బంది గురవుతునారన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆంటోనీ, మున్సిపల్ కార్మికులు రంగస్వామి, నరసప్ప, తిక్కయ్య, జయరాజు, లక్ష్మణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

శ్రీకృష్ణదేవరాయ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి : జనసేన

ప్రజాశక్తి - ఆదోని

శ్రీకృష్ణదేవరాయ జయంతి రోజున అధికారులు ఏర్పాట్లు చేయక పోవడం దారుణమని జనసేన పార్టీ ఆదోని నియోజకవర్గం ఇంచార్జి మల్లప్ప డిమాండ్ చేశారు.

గురువారం ఆదోని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయ కాంస్య విగ్రహానికి పూలమాలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రాయలనాటి కాలంలో రాయలసీమలో వజ్రాలను వీధుల్లో అమ్మేవారిని అలాంటి సుభిక్ష పాలన అందించిన ఘనత శ్రీకృష్ణదేవరాయలకు ఉందన్నారు. ఈ గడ్డ ఏలిన మహారాజుకు ప్రభుత్వం అధికారికంగా నివాళులర్పించకపోవడం దౌర్భాగ్య పరిస్థితి అన్నారు. ప్రభుత్వం అధికారికంగా శ్రీకృష్ణదేవరాయ జయంతి ఉత్సవాల నిర్వహించాలని అధికారులకు వినతి పత్రం ఇస్తామన్నారు. శ్రీకృష్ణదేవరాయల పాలనను పాలకులు స్ఫూర్తిగా తీసుకొని ప్రజల యోగక్షేమాలు చూడాలన్నారు.

దౌర్జన్యాలు అక్రమాలకు తవిస్తు సామాన్యుల ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, రేణు వర్మ, చంద్రశేఖర్, జయరామ్ ,తహెర్ వలి, శ్యామ్ .రాము తదితరులు ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న కోట్ల సూర్య

వివాహ వేడుకల్లో కోట్ల

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కుంకునూరు, దేవనకొండ గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మాజీ కేంద్ర మంత్రివర్యులు, టిడిపి జాతీయ నాయకుడు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గురువారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామా లలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయా వివాహ కార్యక్రమాల్లో మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, టిడిపి నాయకులు బడి గింజల రంగన్న, మాలిక్ బాష, మస్తాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - ఆదోని

విద్యాశాఖ ఆధీనంలోకి వచ్చినా మునిసిపల్ ఉపాధ్యాయుల అనేక సమస్యలు పరిష్కారం కాలేదని, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం యుటీఎఫ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ కాలేజీలో ఓ కార్యక్రమంలో హాజరైన ఆర్‌జేడి ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పట్టణ అధ్యక్షుడు సునీల్ రాజ్ కుమార్ మాట్లాడారు. ముఖ్యంగా 2018 డియస్సీ ద్వారా ఎన్నికై 2019, 2020 సంవత్సరాల్లో ఆదోనిలో నియమింపబడ్డ ఉపాధ్యాయులకు ప్రొబేషన్ డిక్లరేషన్ కాకపోవడంతో ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లు మంజూరు చేయడం లేదన్నారు. వెంటనే 2018 ఉపాధ్యాయుల ప్రొబేషన్ డిక్లరేషన్ చేయాలని, పిరియడికల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2011 డియస్సీ ద్వారా ఎన్నికై 2021లో ఆదోనికి నియమింపబడిన ఉపాధ్యాయులకు కూడా మొదటి సంవత్సరపు ఇంక్రిమెంట్ మంజూరుకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. విద్యార్థులు ఎక్కువ ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని విద్యార్థుల ఆధారంగా సర్దుబాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, జియావుద్దీన్, నాగేష్, జగన్మోహన్ రావు, ఋషికేశావ్, చక్రపాణి, రూహుల్ అమీన్, ఇమ్రాన్, సాదిక్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఆర్‌జెడికి వినతి పత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

మున్సిపల్ టెండర్లు వాయిదా

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జరగనున్న టెండర్ల వేలంపాట వాయిదా వేసామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి గురువారం తెలిపారు. ఝాన్సీ లక్ష్మీబాయి కూరగాయల మార్కెట్ కోసం నలుగురు పశువుల వారపు సంత కాంట్రాక్ట్ కోసం ముగ్గురు జీవాల వారపు సంత నిర్వాణ కోసం ముగ్గురు చొప్పున డిపాజిట్ చెల్లించారన్నారు. టెండర్ల కోసం వేలంపాట దారుల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ఉన్నత అధికారుల అనుమతి కోరామని, త్వరలోనే అనుమతి వస్తుందని, ఈనెల 23న గురువారం బహిరంగ వేలంపాట మున్సిపల్ కార్యాలయంలో ఉంటుందని కమిషనర్ తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూసిన వేలంపాటదారులు వాయిదాతో నిరాశతో వెనుతిరిగారు. అధికారులకు స్పష్టమైన సమాచారం లేకుండా ఎందుకు పిలిచారంటూ పలువురు పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడు మురళీమోహన్ ఆచారి మృతి

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండల కేంద్రమైన గోనెగండ్లలో ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ వడ్ల రంగస్వామి కుమారుడు ఉపాధ్యాయుడు వడ్ల మురళి మోహన్ ఆచారి (47) మృతి చెందారు. మురళీమోహన్ ఆస్పరి మండలం ములుగుందం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు సంతానం. మితభాషి మృదుస్వభావి అందరితో కలసిపోయి కలివిడిగా ఉండే మనస్తత్వం కలిగిన మురళీమోహన్ మృతి చెందడం పలువురుని కలిసి వేసింది.

ఉపాధ్యాయ సంఘాల సంతాపం

మురళీమోహన్ మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే యుటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు నాగమణి, నవీన్ పాటి యాదవ్, నరసిం హులు, గుమ్మల బాబు, ఎస్టియు నాయకులు దేవప్రసన్న, రాజు, వెంకటేశ్వర్లు, ఎల్లప్ప,రామచంద్ర డిటిఎఫ్ నాయకులు, వీరన్న, గంగాధర్ మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల బెనిఫిట్స్ ను వారి కుటుంబ సభ్యులకు అందజేయడానికి కృషి చేస్తామని అన్నారు.

మురళీమోహన్ ఆచారి (ఫైల్)

డిగ్రీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : టిఎన్ఎస్ఎఫ్

ప్రజాశక్తి - ఆలూరు

శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వద్దే పెద్దయ్య అన్నారు. గురువారం ఆలూరు టిడిపి కార్యాలయంలో పత్రిక సమావేశంలో పెద్దయ్య మాట్లాడుతూ విద్యార్థులతో వేలకు వేలు ఫీజులు వసూలు చేసుకొని మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. కళాశాలలో సక్రమంగా క్లాసులు నిర్వహించడం లేదన్నారు. విద్యార్థినీలకు కనీసం కాలకృత్యాలు తీర్చుకో వడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూనివర్సిటీ అధికారులు కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యార్థుల సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ తాలూకు అధ్యక్షుడు తల్లారి సిద్ధప్ప, కార్యదర్శి మనోహర్ యాదవ్ పాల్గొన్నారు.

మహిళా విలేకరిపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి దేహశుద్ధి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని స్థానిక సోమప్ప సర్కిల్‌లో కడిమెట్ల నాగేష్ అనే వ్యక్తి (మీడియా నాడి) మహిళా విలేకరి పద్మావతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తి స్తూ, దుర్భాషలాడినందుకు నాగేష్‌ను చెప్పుతో కొట్టి దేహశుద్ధి చేసింది. అక్కడే ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌లు మహిళాలకి రక్షణ కల్పించేది పోయి, వీడియోలు తీయ్యటం ఏమిటి అని? ఆమె ప్రశ్నించ్చారు. అనంతరం ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీస్‌లు కేసు నమోదు చేశారు. నాగేష్‌ను రెచ్చగొట్టి ఈ గొడవ జరగడానికి ప్రధానమైన కారకుడు ఎమ్మిగనూరు టౌన్ సీఐ మధుసూదన్ రావు అని పద్మావతి ఆరోపించారు.

మహిళలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ వారే ఇలా ప్రవర్తిస్తే, మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇంకోసారి ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చేసి, మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు.

కారు, ఐచర్ వాహనం ఢీ

- నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - ఆలూరు

మండల పరిధిలోని ఏ.గోనెహాల్ గ్రామ సమీపంలో బుధవారం రాత్రి 10 గంటలకు కారు,ఐచర్ వాహనం ఢీ కొని నలుగురికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కోసిగి మండలం చింతకుంట గ్రామానికి చెందిన రైతులు ఐచర్ వాహనంలో మిరప పంట లోడుతో బళ్లారి వైపు వెళ్తూ మనేకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ దేవిరెడ్డి కుమారులు ఇద్దరు కారులో అదోనికి వెళ్తుండగా ఏ.గోనెహాల్ గ్రామ సమీపంలో ఎదురెదురుగా ఢీ కొనగా కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది.డ్రైవింగ్ చేస్తున్న చిన్న కుమారుడు రామ్ ప్రసన్నకుమార్ రెడ్డి తీవ్ర గాయలయ్యాయి. ఐచర్ వాహనం కారును ఢీ కొనడంతో బోల్తా పడింది. పైన కూర్చున్న రైతులకు, డ్రైవర్‌కు ముగ్గగురికి గాయాలు అయ్యాయి. వీరిని ఆదోని ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవింగ్ చేస్తున్న ప్రసన్న కుమార్ రెడ్డిని మెరుగైన చికిత్స కొరకు హైదరా బాద్‌కు తీసుకెళ్లి నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నుజ్జునుజ్జు అయిన కారు

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

కర్నూలు జిల్లా, కోడుమూరు తాలూకా, సి.బెళగల్ మండలం, సంగాల స్వగ్రామం కాగా గుండ్రేవుల రెవిన్యూ పంచాయతీలో సర్వే నం 237/ఏ లో 1.78, 237/బీ లో 5.15 మొత్తానికి 6.93 పొలం కలదు. దాని తాలూకు 190/2007 గల ఒరిజినల్ డాక్యుమెంట్ సంగాల నుండి బెళగల్ కు బస్సులో వస్తుండగా పోయినది.

ఎవరికైనా దొరికినచో బి.చంద్రన్న, సంగాల (గ్రా), సి.బెళగల్ (మం). సెల్ 9440182098 కు సమాచారం తెలుపగలరని యావన్మందికి తెలుపడమైనది.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S . NO. 653/ 2019

Y. భరత్ కుమార్. ...వాది

-Vs-

Y. మల్లేశ్వరి వగైరా. ...ప్రతివాదులు

2. ప్రతివాదికి దావా సమన్లు

2.G. చంద్రకళ భర్త శ్రీనివాసులు తండ్రి లేట్ G. సత్యనారాయణ
ఇంటి నెం.40-790-B, నెహ్రూ నగర్, కర్నూలు.

పై నంబరు దావా లో వాది ప్లెయింట్ షెడ్యూలు ఆస్తిని మూడు భాగములు చేసి తన యొక్క 1/3 భాగము స్వాధీనము చేయమని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని దావా దాఖలు చేసినాడు. ఇందులో 2వ ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 28-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

SCHEDULE :

A-SCHEDULE:
House bearing no.40-790-B, Kurnool City and Kurnool Municipal Corporation in Sy.no. 122 in 40th ward in Nehru nagar, wtih an extent of 184.72 sq. yards wtih the following boundaries:
East. Public Road, West. House of N.Madhava Reddy bearing no.40/790-5,
North. House of T.Venkata Rami Reddy bearing no. 40/790-C, South. House of T.Satyam Reddy bearing no. 40/790-A, Market Value of the Property Rs. 54,12,110/-.
B-SCHEDULE: Shop Bearing no. 79 in Kurnool Swarnakara Shopping Complex welfare society in Kurnool City, Kurnool Dist, Kurnool Municipal Corporation in ward no.52 with an extent of 15 sq yards with the following
boundaries:
East. Road, West. Srinivasa Cloth Market,
North. Stair case, South. Shop no.79
Market Value of the Property Rs. 3,64,050/-.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 28-02-2023

A.జగదీశ్ కుమార్,
D.భాస్కర్ రెడ్డి,
P.రఘుమోహన్,
వాదుల పరం న్యాయవాదులు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A No. 315/2019 in O.S . NO. 653/ 2019

Y. భరత్ కుమార్. ...వాది/అర్జీదారు

-Vs-

Y. మల్లేశ్వరి వగైరా. ...ప్రతివాదులు/రెస్పాండెంట్లు

2వ రెస్పాండెంట్లు (ప్రతివాదుల) కు ఆర్డర్
39 రూలు1&2 మరియు C.P.C ప్రకారం నోటీసులు

2.G. చంద్రకళ భర్త శ్రీనివాసులు
తండ్రి లేట్ G. సత్యనారాయణ,
ఇంటి నెం.40-790-B, నెహ్రూ నగర్, కర్నూలు.

పై నంబరు దావా లో వాది ప్లెయింట్ షెడ్యూలు ఆస్తిని మూడు భాగములు చేసి తన యొక్క 1/3 భాగము స్వాధీనము చేయమని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని దావా దాఖలు చేస్తు సదరు ప్లెయింట్ షెడ్యూలు ఆస్తిని రెస్పాండెంట్లు ఎవరికైనా ట్రాన్స్‌ఫర్ చేయకుండా ఎలాంటి అన్యాక్రాంతములు జరపకుండా ఇంటీరిమ్ ఇంజన్‌క్షన్ అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో 2వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 28-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూల ముగా తెలియజేడమైనది.

SCHEDULE :

A-SCHEDULE:
House bearing no.40-790-B, Kurnool City and Kurnool Municipal Corporation in Sy.no. 122 in 40th ward in Nehru nagar, wtih an extent of 184.72 sq. yards wtih the following boundaries:
East. Public Road, West. House of N.Madhava Reddy bearing no.40/790-5,
North. House of T.Venkata Rami Reddy bearing no. 40/790-C, South. House of T.Satyam Reddy bearing no. 40/790-A,
Market Value of the Property Rs. 54,12,110/-.
B-SCHEDULE:
Shop Bearing no. 79 in Kurnool Swarnakara Shopping Complex welfare society in Kurnool City, Kurnool Dist, Kurnool Municipal Corporation in ward no.52 with an extent of 15 sq yards with the following
boundaries:
East. Road, West. Srinivasa Cloth Market,
North. Stair case, South. Shop no.79
Market Value of the Property Rs. 3,64,050/-.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 28-02-2023

A.జగదీశ్ కుమార్,
D.భాస్కర్ రెడ్డి,
P.రఘుమోహన్ ,
వాదుల పరం న్యాయవాదులు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S . NO. 470/ 2019

సయ్యద్ నూరుద్దీన్ వగైరా. ...వాదులు

-Vs-

అజామ్ వగైరా. ...ప్రతివాదులు

2,3,5,6,9 ప్రతివాదులకు దావా సమన్లు

2.మహమ్మద్ పీర్ తండ్రి సయ్యద్ ఫకీర్ సాబ్
@ సయ్యద్ ఫకృద్దీన్,
3.షహజాదీ తండ్రి సయ్యద్ ఫకీర్ సాబ్
@ సయ్యద్ ఫకృద్దీన్,
5. పైరి తండ్రి సయ్యద్ ఫకీర్ సాబ్
@ సయ్యద్ ఫకృద్దీన్ ,
6. సయ్యద్ నూర్జహాన్ తండ్రి సయ్యద్ ఫకీర్ సాబ్
@ సయ్యద్ ఫకృద్దీన్
9.ఆషియా తండ్రి లేట్ లతీఫ్,
అందరు R/o ఇంటి నెం.11/116,
ఉస్మానియా కాలేజ్ రోడ్, కర్నూలు.

పై నంబరు దావా లో 1 నుండి 8 వాదులు దావా D షెడ్యూలు అస్తిపైనా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఇప్పించమని, 2) 9 నుండి 18 వాదులు దావా C షెడ్యూలు అస్తిపైనా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఇప్పించమని, 3) 19 నుండి 33 వాదులు దావా F షెడ్యూలు అస్తిపైనా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఇప్పించమని, 34 నుండి 40 వాదులు దావా E షెడ్యూలు అస్తిపైనా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో 2,3,5,6,9 ప్రతివాదులైనా అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 24-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

SCHEDULE :
1.Syed Mohiddin ‘C’ Schedule (Plainitffs no. 9 to 18) Sy.no. 173/2B, AC.1.75, out of Northern Portion Ac.1.17.
North. Sokra Bee Share of Land, South. Abdul Razak & Fakruddin Share Lands, East.Kasireddy Venkata Reddy Banglow, West. Abdul Razak land and Fakruddin land.
2. Syed Hussain Bee ‘D’ Schedule (Plainitffs no. 1 to 8) Sy.no. 173/1B, AC.1.70, out of Northern Portion Ac. 0.60.
North. Church, South. Abdul Razak Share Lands, East.Haleema Bee Share land, West. Medam Venkaiah Road.
3.Syed Sokra Bee ‘E’ Schedule Property (Plainitffs no. 34 to 40) Sy.no. 173/1B, AC.1.70, out of Northern Portion Ac. 0.25.
North. Church, South. Syed Mohiddin land Share Lands, East.Haleema Bee Share land, West. Hussian Bee Share land.
4. Syed Haleema Bee ‘F’ Schedule Property (Plainitffs no. 18 to 33) Sy.no. 173/1B, AC.1.70, out of Northern Portion Ac. 0.25.
North. Church, South. Syed land Share Lands, East.Pasurula Gorashana Shala West. Sokra Bee Share land.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 24-02-2023

S.చాంద్ బాషా,
వాదుల పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A No. 50/2019 in O.S . NO. 470/ 2019

సయ్యద్ నూరుద్దీన్ వగైరా. ...వాదులు

-Vs-

అజామ్ వగైరా. ...ప్రతివాదులు

2,3,5,6,9 రెస్పాండెంట్లు (ప్రతివాదుల) కు నోటీసులు

2.మహమ్మద్ పీర్ తండ్రి సయ్యద్ ఫకీర్ సాబ్
@ సయ్యద్ ఫకృద్దీన్,
3. షహజాదీ తండ్రి సయ్యద్ ఫకీర్ సాబ్
@ సయ్యద్ ఫకృద్దీన్,
5. పైరి తండ్రి సయ్యద్ ఫకీర్ సాబ్
@ సయ్యద్ ఫకృద్దీన్,
6.సయ్యద్ నూర్జహాన్ తండ్రి సయ్యద్ ఫకీర్ సాబ్
@ సయ్యద్ ఫకృద్దీన్
9.ఆషియా తండ్రి లేట్ లతీఫ్,
అందరు R/o ఇంటి నెం.11/116,
ఉస్మానియా కాలేజ్ రోడ్, కర్నూలు.

పై నంబరు దావా లో 1 నుండి 8 వాదులు దావా D షెడ్యూలు అస్తిపైనా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఇప్పించమని, 2) 9 నుండి 18 వాదులు దావా C షెడ్యూలు అస్తిపైనా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఇప్పించమని, 3) 19 నుండి 33 వాదులు దావా F షెడ్యూలు అస్తిపైనా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఇప్పించమని, 34 నుండి 40 వాదులు దావా E షెడ్యూలు అస్తిపైనా పర్మినెంట్ ఇంజన్‌క్షన్ ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేస్తు మరియు దావా షెడ్యూలు అస్తిపైనా ఎలాంటి అన్యాక్రాంతములు జరపకుండా మరియు ప్రతివాదులు గానీ వారి తరపురన మనుషుల గానీ దావా షెడ్యూలు ఆస్తిలో ప్రవేశించకుండా యాడ్ ఇంటీరిమ్ ఇంజన్‌క్షన్ అర్జీ దాఖలు చేసినారు. ఇందులో 2,3,5,6,9 ప్రతివాదులైనా అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 24-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాది కాని హజరై మీకు గల అభ్యంతర ములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

SCHEDULE :
1.Syed Mohiddin ‘C’ Schedule (Plainitffs no. 9 to 18) Sy.no. 173/2B, AC.1.75, out of Northern Portion Ac.1.17.
North. Sokra Bee Share of Land, South. Abdul Razak & Fakruddin Share Lands, East.Kasireddy Venkata Reddy Banglow, West. Abdul Razak land and Fakruddin land.
2. Syed Hussain Bee ‘D’ Schedule (Plainitffs no. 1 to 8) Sy.no. 173/1B, AC.1.70, out of Northern Portion Ac. 0.60.
North. Church, South. Abdul Razak Share Lands, East.Haleema Bee Share land, West. Medam Venkaiah Road.
3. Syed Sokra Bee ‘E’ Schedule Property (Plainitffs no. 34 to 40) Sy.no. 173/1B, AC.1.70, out of Northern Portion Ac. 0.25.
North. Church, South. Syed Mohiddin land Share Lands, East.Haleema Bee Share land, West. Hussian Bee Share land.
4. Syed Haleema Bee ‘F’ Schedule Property (Plainitffs no. 18 to 33) Sy.no. 173/1B, AC.1.70, out of Northern Portion Ac. 0.25.
North. Church, South. Syed landShare Lands, East.Pasurula Gorashana Shala West. Sokra Bee Share land.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 24-02-2023

S.చాంద్ బాషా,
వాదుల పరం న్యాయవాది,
కర్నూలు.

డాకుమెంట్ పోయినది

ఆదోని పట్టణానికి చెందిన బండారి ఆదిత్య కుమార్ S/o. B. శ్రీనివాసులు R/O H.No. 1/541/135 APHB కాలని ఆదోని బండారి ఆదిత్యకుమార్ సంబంధించిన రిజిస్టర్ ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్ పోయినది ఈ డాక్యుమెంట్ నెం. 475/1998, రిజిస్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4060/2002 సంబందించిన డాక్యుమెంట్ 23/1/2023 తేది ఇంటి దగ్గర నుండి బైకుపై వెళ్ళి మార్గంలో ఆర్ట్ కాలేజ్ బాస్ స్టాప్ దగ్గరలో పడిపోయినది. ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరకినచే ఈ క్రింది ఫోన్ నెంబరులను సంప్రదించగలరని కోరుచున్నాము సెల్. 7075448648.

స్వామి అమ్మవార్లకు పుష్ప పల్లకి సేవ నిర్వహిస్తున్న వేద పండితులు

ఎన్నికల పర్వం ఆరంభం

- మండలి ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల - తొలి రోజు దాఖలు కాని నామినేషన్లు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

శాసనమండలి ఎన్నికల పర్వం ఆరంభమైంది. ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలతో పాటు కర్నూలు జిల్లా స్థానిక సంస్థల శాసన మండలి స్థానాలకు నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. నామినేషన్ల స్వీకరణకు తొలి రోజైన గురువారం కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఒక్కరు కూడా నామినేషన్ దాఖలు చేయలేదు. మరో వైపు పశ్చిమ రాయలసీమ పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కర్నూలు జిల్లా అభ్యర్థులెవరకూ నామినేషన్ దాఖలు చేయలేదని జెసి రామసుందర్ రెడ్డి తెలిపారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్ రెడ్డి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పదవీ కాలం ముగుండటంతో ఆ రెండు స్థానాలకు ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే స్థానిక సంస్థల మండలి కోటా కింద కెఇ ప్రభాకర్ స్థానానికి కూడా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసేందుకు ఈ నెల 23 వరకు గడువు ఉంది. 24న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చేపట్టనున్నారు. 27 వరకు నామినేషన్ల ఉప సంహరణకు అవకాశం ఉంటుంది. అనంతరం బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. మార్చి 13న మండలి ఎన్నికలకు పోలింగ్ ప్రక్రియ చేపట్టనున్నారు. మార్చి 16న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అనంతపురం జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్నారు. సహాయక ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా కర్నూలు, నంద్యాల జిల్లా అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి వ్యవహరిస్తున్నారు. కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.

స్వామి అమ్మవార్లకు పుష్ప పల్లకి సేవ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు పుష్ప పల్లకి సేవా కార్యక్రమాన్ని దేవస్థానం వారు నిర్వహించారు. 11 రోజులపాటు నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలలో ఆరవ రోజు ఉదయం నుండి రాత్రి వరకు సమయం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం అక్క మహాదేవ అలంకారం మండపంలో స్వామి అమ్మ వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రథసాల వద్ద వివిధ రకాల పూలతో అలంకరించి పుష్ప పల్లకిలో ఆశీనులు చేశారు. అనంతరం అక్కడి నుండి నంది గుడి వరకు, తిరిగి రథశాల వద్దకు ఈ పుష్ప పల్లకిని వివిధ రకాల కళానృత్యాలు, చెక్కభజన, కోలాటం, నృత్య ప్రదర్శనలు, విద్యుత్ దీపాలంకరణలు, వేదమంత్రాల మధ్య పుష్ప పల్లకి సేవ, గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తులను అలరించేందుకు శివ దీక్ష శిబిరాలలో, పుష్కరిని వద్ద, కళావేదిక వద్ద వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

పాఠశాలలను డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి - గోస్పాడు

గోస్పాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపిపి స్కూల్, పసురపాడు పాఠశాలలను డిఇఒ అనురాధ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తు కోసం కష్టపడి చదవాలని, నైతిక విలువలు పెంపొందించుకోవాలని తెలిపారు. ఉన్నత వ్యక్తిత్వం అలవరచుకోవాలని చెపాపరు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఎస్ఎ-1 మార్కులు ఆన్‌లైన్ నమోదు గిరించి అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ చేయకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఆ తర్వాత మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి చేశారు. లెమన్ రైస్‌లో పులుపు తగ్గిందని, రుచిగా చేయాలని ఎండిఎం ఏజెన్సీని హెచ్చరించారు. అటెండెన్స్‌కు మీల్ టేకెన్‌కు తేడాను గుర్తించి, హెచ్ఎం పర్యవేక్షణలో లోపాలు ఉన్నాయని షోకాజ్ నోటీస్‌ను జారీ చేశారు. అనంతరం పసురపాడు పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు వర్క్ బుక్‌లలో తప్పులను సరిదిద్దిన తర్వాతనే టిక్ వేసి సంతకం పెట్టాలని సూచించారు. పోస్ట్ బాక్స్‌ను వెంటనే అమర్చాలని హెచ్ఎం రాజశేఖర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ అబ్దుల్ కరీం, సిఆర్‌పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకుంటున్న డిఇఒ అనురాధ

రాజోలి ఆనకట్టను కేంద్ర అధికారులు పరిశీలన

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని రాజోలి ఆనకట్టను కేంద్ర జల వనరుల శాఖ అధికారులు చీఫ్ ఇంజినీరు డా. ఆర్యన్ శంఖువా, డిప్యూటీ డైరెక్టరు పి. శ్రీనివాసులు, కన్సల్టెంట్ ఇంజినీరు రామరాజు గురువారం పరిశీలించారు. స్థానిక ఆనకట్టను పరిశీలించి కుందూ నది స్థితిగతులను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. నదుల అనుసంధానంలో భాగంగా రాజోలి ఆనకట్టను కేంద్ర జలవనరుల శాఖ అధికారులు సందర్శించి నట్లు డీఈ బ్రహ్మారెడ్డి తెలిపారు. కుందూలో ప్రవహించే నీటి ప్రవాహాన్ని, కుందూ విస్తరణ పనుల గురించి తెలుసుకున్నారు. రాజోలి ఆనకట్ట నుంచి కడప జిల్లా ఆదినిమ్మాయపల్లె వరకు కుందూ నది పొడవు, వెడల్పులను తెలుసుకుని, కుందూ అభివృద్ధికి నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి అందిస్తామన్నారు. ఏఈలు రామ్మోహన్ రావు, జమాల్ వలి, జేఈ పవన్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

రాజోలి ఆనకట్టను పరిశీలిస్తున్న కేంద్ర జల వనరుల శాఖ అధికారులు

పోతుల నాగరాజును గెలిపించండి

- ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - వెలుగోడు

పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామదాసు, సిఐటియు మండల అధ్యక్షులు వాదం నాగమోహన్‌లు పట్టభద్రులను కోరారు. గురువారం వెలుగోడు పట్టణంలోని ఎండిఓ కార్యాలయం, ఉపాధి, వెలుగు, 5- 3 సచివాలయాలు, మోడల్ స్కూలు, కస్తూర్బా స్కూలు, గుంతకందాల గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్, సచివాలయం అబ్దుల్లాపురం గ్రామంలో స్కూలు, సచివాలయాల్లో పోతుల నాగరాజుకు మద్దతుగా వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న మేధావులు ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సిఐటియు నాయకులు వెంకటయ్య, కిషోర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న డాక్టర్ పోతుల నాగరాజుకి, కత్తి నరసింహారెడ్డికి మద్దతుగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం కొలిమిగుండ్లలో నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూలు, కస్తూరిబాగాంధీ విద్యాలయ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ, బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ మద్దయ్య యాదవ్ మాట్లాడుతూ మార్చిలో జరిగే శాసనమండలి ఎన్నికలలో నిరంతరం ప్రజా సమస్యలపై గళం విప్పే నాయకులను ఎన్నుకోవాలన్నారు. పోతుల నాగరాజుకి, కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సుంకన్న, ఎస్‌టియు మండల అధ్యక్షుడు రమణయ్య, గొర్రెల పెంపకదారుల సంఘం డైరెక్టర్ బి జయరాముడు, యాదవ సంఘం మండల అధ్యక్షులు మొలక హుస్సేన్ యాదవ్, చిన్న సుబ్బారెడ్డి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ పోతుల నాగరాజును గెలిపించాలని కోవెలకుంట్ల పట్టణంలోని ఆదర్శ ఉన్నత పాఠశాల, వివిధ పాఠశాలల్లో, సంజామలలోనపి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో బిసి ఎస్సి ఎస్టి ముస్లిం మైనార్టీ సమైక్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివైఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వర్లు, యాదవ సంఘం నాయకులు మద్దయ్య యాదవ్, బాలు యాదవ్, పాపన్న యాదవ్, జయరాం యాదవ్, బండారు కృష్ణమూర్తి యాదవ్, చల్లా మోహన్ యాదవ్, శ్రీనివాసులు యాదవ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

వెలుగోడు : కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

కోవెలకుంట్ల : కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

వాహనం ఢీకొని మల్లన్న భక్తుడు మృతి

- మరో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం రుద్రవరం గ్రామ సమీపంలో గురువారం తెల్లవారుజామున కాలినడకన శ్రీశైలం వెళుతున్న భక్తులను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బళ్లారి జిల్లా వై.కగ్గల్ గ్రామానికి చెందిన అడ్లిగ రమేష్(50), బళ్లారి జిల్లా మెక గ్రామానికి చెందిన రామాంజని, కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిన్న హెూతూరు గ్రామానికి చెందిన పంపయ్యలు శ్రీశైలానికి కాలినడనక వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. అడ్లిగ రమేష్(50) అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ఆత్మకూరు, కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతి చెందిన కన్నడ భక్తుడు అడ్లిగ రమేష్

విద్యార్థి సురేంద్రనాయుడును అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి సైన్స్ విజ్ఞాన ప్రదర్శనకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం వేంపెంట జడ్పీహెచ్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థి సురేంద్ర నాయుడు జిల్లాస్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో మంచి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యాడని పాఠశాల హెచ్ఎం జి కృష్ణమూర్తి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని శ్రీ ఎస్పిజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జరిగిన ఈసిఓ ఫ్రెండ్లీ మెటీరియల్ (పర్యావరణ హిత వస్తువులు) విభాగంలో వ్యర్థమైన ప్లాస్టిక్‌తో డీజిల్ తయారు చేయుట గురించి జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారని అన్నారు. ఈ నెల 27, 28వ తేదీలలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొనేందుకు ఎంపికయ్యారని తెలిపారు. గైడ్ టీచర్ మల్లికార్జున ప్రతిభ చూపిన విద్యార్థిని, సైన్స్ విభాగం ఉపాధ్యాయులందరినీ హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

సైన్స్ ఫెయిర్‌లో ద్వితీయ స్థానం

చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్సు ఫెయిర్ పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారని హెచ్ఎం కోటయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ స్థానిక పాఠశాల విద్యార్థులు ఈనెల 14న జిల్లా స్థాయిలో జరిగిన సైన్సు ఫైర్ పోటీల్లో ఏటీఎల్ విభాగంలో 'ఫైర్ ఫైటింగ్ రోబోట్ అంశంలో అద్భుత ప్రదర్శన చేసి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. విద్యార్థులను, సైన్సు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రాజేంద్రప్రసాదు, విజయరాజు, నరసింహారెడ్డి, బురాన్, సుబ్రహ్మణ్యం, జయన్న, ప్రసాదు. సహదేవరెడ్డి, విజయమణి పాల్గొన్నారు.

సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో ద్వితీయ స్థానం

పాణ్యం : పాణ్యం ప్రభుత్వ పాఠశాలకు చెందిన 9 వంతరగతికి చెందిన శ్రీను వాసులు నంద్యాల లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో యు ఆకారంలో వున్న రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా చూపే ఇండికేటర్‌ను ప్రదర్శన చేసి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొందాడు. ఉరుకుల పరుగుల జీవితంలో ప్రమాదాలు అనునిత్యం అయ్యాయి. వాటిని తగ్గించడానికి ఇలాంటి ఉపకరణాలు ఎంతగానో ఉపయోగ పడతాయని వివరించారు. విద్యార్థి శ్రీనును, ప్రాజెక్ట్ రూపకల్పన చేసిన సైన్స్ ఉపాధ్యాయుడు ప్రసాద్‌ను పాఠశాల హెచ్ఎం జిలాన్ బాషా, ఉపాధ్యాయులు యశోద, కనకరాజు, షరీఫ్, సంజీవ కుమార్ అభినందించారు.

మహానందిలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతోపాటు ధ్వజారోహణం, ఉత్సవాలను వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ వేద మంత్రాలతో ప్రారంభించారు. ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి దంపతులచే విశేష పూజలు నిర్వహించారు. ఈవో దంపతులను కంకణదారులను చేసి ఆలయంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు వేదపండితులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి స్వామి వార్లను కంకణదారులను చేశారు. సాయంత్రం అంకురారోపణం,అగ్ని ప్రతిష్ఠాపన, కలశ స్థాపనం, వాస్తుపూజ, వాస్తుహెూమాలు, భేరీపూజ నిర్వహించారు. ధ్వజ స్తంభం వద్ద ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. మొదటి రోజు ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను శేష వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, స్వామి వారి ఉత్సవం ప్రారంభించారు.

కూలిన కల్వర్టు గుంతలో వేసిన రాళ్లు

కూలిన కల్వర్టు..

- పార్వేట ఉత్సవ పల్లకి సాగేదెలా...

ప్రజాశక్తి -రుద్రవరం

రుద్రవరం మండలంలోని తిప్పారెడ్డి పల్లె గ్రామానికి సమీపంలో ఉన్న లింగమయ్య స్వామి గుడి వద్ద నుంచి పంట పొలాలకు వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు దినదినానికి కూలిపోతోంది. చిలకలూరి గ్రామం నుండి తిప్పారెడ్డి పల్లెకు అహెూబిల లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ మూర్తుల పారువేట పల్లకిని ఈ దారి వెంట బోయలు మోసుకుంటూ రాత్రి సమయంలో వస్తారు. ఒకవైపు రాత్రి సమయం, మరోవైపు కూలిన కల్వర్టు మధ్యలో బోయలు పల్లకిని మోసుకొస్తున్న సమయంలో ఏ ప్రమాదం వాటిల్లుతుందోనని అటు గ్రామస్తులు, ఇటు బోయలు ఆందోళన చెందుతున్నారు. ఈ దారి నుంచి పంట పొలాలకు వెళ్లే రైతులు, తాత్కాలికంగా కూలిన కల్వర్టు గుంతలో రాయి, రప్పలు వేసుకున్నారు. దీంతో కల్వర్టు కింది ప్రాంతంలో ఉన్న పంట పొలాలకు నీటిపారుదల తగ్గుతోంది. అటు వ్యవసాయ రైతులను, బాటసారులు పడే అవస్థలను గుర్తించి ఏ ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

యాత్రికులకు వైద్యసేవలు అందించాలి : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం

మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న సూచించారు. దేవస్థానం చేసిన ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన 30 పడకల ఆసుపత్రిని, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రగా వచ్చే యాత్రికులకు కాళ్లకు బొబ్బలను తగ్గించే ఆయింట్మెంట్లు, నొప్పుల కోసం టాబ్లెట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. యాత్రికులకు అందించవలసిన సేవల గురించి డాక్టర్ సోమశేఖరయ్యకు వివరించారు. అనంతరం నంది సర్కిల్ సమీపంలో ఏర్పాటు చేసిన దేవస్థానం సమాచార కేంద్రాన్ని పరిశీలించారు. దేవస్థానం సమాచారం గురించి ఓపిగ్గా భక్తులకు సమాధానం ఇవ్వాలని, సంబంధించిన కరపత్రాలను అందుబాటులో ఉంచాలని శ్రీశైల ప్రభ విభాగ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం లడ్డు ప్రసాదాల తయారీ కేంద్రాలను పరిశీలించారు. భక్తులు అధిక సమయం విక్రయ కేంద్రాల వద్ద వేచి ఉండకుండా త్వరగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లో భక్తుల సంఖ్య అధికమైతే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ తర్వాత అన్న ప్రసాద వితరణ తయారీ కేంద్రాన్ని, వండిన వంటకాలను పరిశీలించారు. భక్తులకు సమయానుగుణంగా అన్న ప్రసాదాలను అందించాలని సూచించారు. వంట తయారీ కేంద్రంలో, వడ్డించే కేంద్రాలలో శుభ్రతను పాటించాలని సూచించారు. దర్శనం క్యూలైన్లలో తొక్కిసలాట జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లో ఉన్న భక్తులకు మంచినీరు, అల్పాహారం, ఉదయం సమయంలో వేడి పాలు అందిస్తూ ఉండాలని సూచించారు. అలాగే ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు కలిసి సుడిగాలి పర్యవేక్షణ చేశారు. ఈ పర్యవేక్షణలో భాగంగా కైలాస ద్వారం, పాతాళగంగ, సాక్షి గణపతి, హటకేశ్వరం వైద్య శాలలను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని చైర్మన్ చక్రపాణి రెడ్డి సిబ్బందికి సూచించారు.

మాట్లాడుతున్న ఇఒ లవన్న

జగనన్న కాలనీకి నీటి సరఫరా

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీకి పైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేసినట్లు సర్పంచు పెరుమాళ్ళ శేషన్న గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడారు. గ్రామంలోని జగనన్న కాలనీలో నీటి సమస్య తలెత్తకుండా రౌండ్ ట్యాంకు నిర్మించి పైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేయించామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని, కాలనీలో ఇండ్ల నిర్మాణానికి నీటి సమస ఉన్నందున్న లబ్దిదారులు ఇబ్బందులు పడకుండా ముందస్తు నీటి వసతిని ఏర్పాటు చేశామన్నారు.

అహోబిల బ్రహ్మోత్సవాల విజయవంతానికి కృషి చేయాలి

- ఆర్‌డిఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అహెూబిలం బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేసి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని నంద్యాల ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నంద్యాల ఆర్డిఓ శ్రీనివాసులు అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు మౌలిక వసతులు కల్పించే విధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అహెూబిలమఠం అధికారులు సమన్వయంతో కలిసి పని చేసి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అహెూబిల మఠం, పోలీసు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, ట్రాన్స్కో, పంచాయితీ రాజ్, గ్రామ సచివాలయ, తదితర శాఖలకు సంబంధించిన ముఖ్య అధికారులతో, స్థానిక సర్పంచులతో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించామన్నారు. అహెూబిలేసుని దర్శనానికి వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్సులను సిద్ధంగా ఉంచాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించామని తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు వసతి గదులు, స్నానపు గదులు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించినట్లు చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అహెూబిలం బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని, వారికి అహెూబిల మఠం పూర్తిస్థాయి సహకారం అందించాలన్నారు. సమావేశంలో తహసిల్దార్ హరినాధరావు, ఎన్నికల ఉపతాసిల్దార్ రవీంద్ర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, మఠం ప్రతినిధి సంపత్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, మైనర్ ఇరిగేషన్, అటవి శాఖ తదితర శాఖల అధికారులు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

ట్యాంకు నుంచి నీటి విడుదల చేస్తున్న సర్పంచు శేషన్న

బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బందోబస్తు : డిఎస్‌పి

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు 120 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు డిఎస్‌పి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం మహానంది పోలీస్ స్టేషన్లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ ఏడాది పార్కింగ్ స్థలాన్ని ఆలయానికి సమీపంలోకి తీసుకువచ్చినందుకు ఎలాంటి పాసులు మంజూరు చేయడం లేదన్నారు. ఆలయానికి 200 మీటర్ల దూరంలో పెద్ద నంది విగ్రహం వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశామని, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో పార్కింగ్‌లో వాహనాలు భద్రంగా చూస్తారన్నారు. భక్తులు పార్కింగ్ స్థలంలో వాహనాలను పార్కింగ్ చేస్తూ సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలలో నలుగురు సిఐలు, 6 మంది ఎస్‌ఐలు, 110 మంది పోలీస్ సిబ్బందితోపాటు డాగ్ స్క్వాడ్, మొబైల్ టీమ్స్ ద్వారా 24 గంటలు బందోబస్తు నిర్వహించనున్నట్లు చెప్పారు. అత్యవసర సమయాలలో టోల్ ఫ్రీ నెంబర్, టూరిజం పోలీస్ కేంద్రం వద్ద ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే ఓంకార పుణ్యక్షేత్రంలో సీఐతోపాటు ఇద్దరు ఎస్‌ఐలు, 48 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవనందుల క్షేత్రాలలో ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. భోగేశ్వరం క్షేత్రంలో ఇద్దరు ఎస్‌ఐలు, 30 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐ రవీంద్ర, మహేష్ బాబు, ఎస్సై సీసీ నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై వైసిపి మోయలేని భారాలు : టిడిపి

ప్రజాశక్తి - వెలుగోడు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజలపై పన్నులు, ధరలు భారాలు వేస్తోందని టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలిలుల్లా ఖాన్ అన్నారు. గురువారం వెలుగోడు పట్టణంలోని రోఖీయాబీ దర్గా, అరబిక్ మదరస ప్రాంతాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో చేసిన అభివృద్ధిని వైసిపి ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. ఇకపై ప్రజలు చైతన్యవంతులై వైసిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, మేజర్ గ్రామ పంచాయితి మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్, హిదాయత్ అలీ, టైలర్ సయ్యద్, హుస్సేన్ సాహెబ్, హీదయత్, ఖాజా, ఖలీల్, చంద్ర, ఇంతియజ్, రామ సుబ్బయ్య, మస్తాన్, ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - నంద్యాల

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆల్ కర్నూల్ చెస్ అసోసియేషన్ నిర్వహణలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన నంద్యాల జిల్లా స్థాయి 19 సంవత్సరాల లోపు బాల బాలికల చదరంగం పోటీల విజేతలకు గురువారం బహుమతి ప్రదానం చేశారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రామకష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, లయన్స్ క్లబ్ కోశాధికారి రత్న కుమార్ అతిధులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఆర్బిటర్లు ఇమామ్, సుజాత పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చదరంగం పోటీల విజేతలతో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ప్రిన్సిపల్ సుబ్బయ్య,నిర్వాహకులు

యాగంటిలో బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

- నేటి నుంచి 21 వరకు బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలకు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ తోటా బుచ్చిరెడ్డి, ఆలయ కార్యనిర్వణ అధికారి చంద్రశేఖర్ రెడ్డిలు గురువారం తెలిపారు. ఈ నెల 17 నుంచి 21 వరకు యాగంటి క్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 17న శుక్రవారం ఉదయం 8 గంటలకు ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 18న మహా శివరాత్రి పర్వదినాన ఉదయం 5 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, కుంకుమార్చన, సహస్ర నామావళి కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అదే రోజు అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19న తెల్లవారుజామున 4.30గంటలకు ఉమామహేశ్వరస్వామి వార్ల కళ్యాణోత్సవం, సాయంత్రం 4 గంటలకు నందికోల ఉత్సవం, రాత్రి రేలారే రెలా, జబర్దస్త్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20న స్వామివార్ల రథోత్సవం జరుగుతాయన్నారు. 21న శివదీక్షా విరమణ, పూర్ణాహుతి, నాగవల్లి, వసంతోత్సవం, తెప్పోత్సవం కార్యక్రమాలతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

ఏర్పాట్లు పూర్తి : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆలయ ఈవో, చైర్మన్ తెలిపారు. ప్రత్యేక క్యూ లైన్ ద్వారా స్వామి దర్శనం కల్పిస్తున్నామని, వేసవితాపానికి గురికాకుండా దేవస్థానం అంతా షామియనాలు, భక్తుల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పాణ్యం గడ్డ టిడిపి అడ్డా : గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి - గడివేముల

పాణ్యం గడ్డ తెలుగుదేశం పార్టీ అడ్డా అని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేసి పాణ్యం నియోజకవర్గంలో పార్టీ జెండాను ఎగరవేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరు చరిత రెడ్డి అన్నారు. గురువారం గడివేములలో టిడిపి కార్యాలయన్ని నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, పాణ్యం నియోజకవర్గం ఇంచార్జ్ గౌరు చరితరెడ్డి ప్రారంభించారు. అనంతరం టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సైకిల్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకోవాలని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు అన్నారు. మండలంలోని నాయకులు ఐక్యమత్యంగా ఉండి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పాణ్యం నియోజకవర్గంలో 15 రోజులపాటు నారా లోకేష్ పాదయాత్ర ఉంటుందని, అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు వంగల శ్రీనివాస్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి సీతారామిరెడ్డి. మండల నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి. చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ. సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ సుభద్రమ్మ. రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డు లక్ష్మీదేవి. ప్రశాంతి. గడిగరేవుల శ్రీనివాసులు. అంగజాల కృష్ణ యాదవ్. శ్రీనివాస్ యాదవ్. బూజునురు రామచంద్రారెడ్డి. దిలీప్ కుమార్ రెడ్డి. జయంత్ రెడ్డి. రఫిక్. ఫరూక్. ప్రకాష్ రెడ్డి. ఉండుట్ల సర్పంచ్ గంగాధర్ రెడ్డి. నారాయణ రెడ్డి. ఈశ్వర్ రెడ్డి. కత్తి శివారెడ్డి. ముత్రునాయక్. రాజు నాయక్. ఐ టిడిపి కార్యకర్త రాజు. ం కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు చేసి మాట నిలబెట్టుకోవాలి

- ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్

ప్రజాశక్తి - నందికొట్కూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సిపిఎస్‌ను రద్దు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. నందికొట్కూరు పట్టణం, మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలను ఆయన సందర్శించి ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయుల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిపిఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తామని హామీ ఇచ్చి, ఉద్యోగ సంఘాలతో ఇప్పటికీ నాలుగు సార్లు సమావేశాలు ఏర్పాటు చేసినా సిపిఎస్ రద్దు చేయలేదని, ఒపిఎస్‌ను పునరుద్ధరించలేదన్నారు. మళ్లీ మధ్యగా జిపిఎస్ అంటూ కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి ప్రత్యామ్నాయం లేకుండా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ మురళీధర్, జిల్లా అధ్యక్షులు ఎం.అజాంబేగ్, మండల బాధ్యులు నారాయణ స్వామి, ప్రసాద్ రావు, సీనియర్ నాయకులు పవిత్రన్, నాగరత్నం, యుటిఎఫ్ మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం పోరాటాలు అభినందనీయం : ఎంపిపి

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

అన్నదాతల సమస్యలపై ఏపి రైతు సంఘం చేస్తున్న పోరాటాలు అభినందనీయమని ఎంపీపీ సువర్ణమ్మ కొనియాడారు. గురువారం జూపాడుబంగ్లా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీ రైతు వాణి క్యాలెండర్‌ను ఎంపీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు వేల్పుల ఏసన్న మాట్లాడుతూ.. నందికొట్కూరు నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, ఎత్తిపోతల పథకాల ఏర్పాటు కోసం రైతు సంఘం ఎన్నో పోరాటాలు చేస్తోందన్నారు. రైతులు పండించిన పంటలను ఆర్బీకే కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి గిట్టుబాటు ధరలను కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా అనేక రూపాల్లో ఆందోళన చేపట్టి వాటిని రద్దు చేసేవరకు ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు, రైతు సంఘం మండల నాయకులు నరసింహ, లింగన్న, లింగస్వామి, కరీం, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైతు వాణి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సువర్ణమ్మ

ప్యానల్ న్యాయవాదిగా షాహినా బేగం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణానికి చెందిన న్యాయవాది షాహినా బేగంను సబ్‌జైల్‌లో ప్యానెల్ న్యాయవాదిగా ఐదవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు వాసు నియమించారు. మూడు సంవత్సరాల పాటు షాహినా బేగం సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా షాహినా బేగం విలేకరులతో మాట్లాడుతూ సబ్ జైల్లో ఉన్న ఖైదీలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తామన్నారు. న్యాయ సలహాలపై అవగాహన క్యాంపులు, ఇతర కార్యక్రమాలు చేపడతామన్నారు. షాహినాబేగంను పలువురు న్యాయవాదులు అభినందించారు.

షాహినా బేగం

25న చలో ఆదోనిని విజయవంతం చేయండి : బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూర్

కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అప్పర్ భద్ర డ్యాం నిర్మాణం వలన రాయలసీమ వాసులకు అపార నష్టం కలుగుతుందని, దీనిపై ఈ నెల 25న చలో ఆదోనిలో చేసే ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కోరారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం అయిందని విమర్శించారు. ప్రభుత్వం నిరుద్యోగ సమస్య తీర్చడం లేదని, ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందన్నారు. ఉపాధి లేక కూలీలు వలస పోతున్నారని ఆయన తెలిపారు. అప్పర్ భద్ర నిర్మిస్తే రాయలసీమ ప్రాజెక్టుకు నీటి చుక్క ఉండదని అన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరారు. వివేక హత్య కేసు ఒకవైపు, ఉద్యోగాలకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఒకవైపు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు మూడు పంగనామాలు, మూడు నిలువ నామాలు పెట్టి ఇప్పుడు కొత్తగా ఒకటే నామం పెడతానని అంటూ మూడు రాజధానులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కడుక్కోవడానికి సబ్బులు సరిపోతలేవని, జగన్ పెట్టిన నామాలకు జనాలకు కూడా కడుక్కోవడానికి సబ్బులు సరిపోవడం లేవదని వ్యాఖ్యలు చేశారు. సమావేశంలో నాగేశ్వరావు, సీమ కష్ణ, గూడూర్ రవి కుమార్ రెడ్డి, శివారెడ్డి, నాగన్న, శ్రీకాంత్, సాయి, బంగారు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పప్పు శనగకు గిట్టుబాటు ధర కల్పించండి

ప్రజాశక్తి - సంజామల

పప్పు శగన పంటకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు శ్రీరాములు, నాగయ్య, నాగేశ్వరెడ్డిలు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ సంజామల మండలంలో 75 శాతం రైతులు శనగ పంటను వేశారని, ఎకరాకు 13 వేల రూపాయలు ఖర్చు అయిందని, ప్రస్తుతం శనగ పంట ధర క్వింటా రూ.4600 ఉందని, ఇలా అయితే శనగ పంట వేసిన రైతులు భారీగా నష్టపోతారని అన్నారు. కౌలుకు తీసుకున్న రైతులు పరిస్థితి దారుణమన్నారు. శనగ పంట ధర బస్తా రూ. 5000 పైన ఉంటే గిట్టుబాటు అవుతుందని, లేకుంటే ఎక్కువ మంది రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ధర కన్నా ఎక్కువ ధర వస్తే తప్ప సెనగ పంటకు గిట్టుబాటు ఉండదని పేర్కొంటున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

18న జిల్లా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - పగిడ్యాల

మహా శివరాత్రి పండగను పురస్కరించుకుని పగిడ్యాల గ్రామంలో కుర్వ, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18న ఉమ్మడి జిల్లా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడారు. కబడ్డీ పోటీలు హెూమ్ టీమ్స్ ఒక్క రోజు టోర్నమెంట్ మాత్రమేనని అన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.12 వేలు, రెండవ బహుమతి రూ.10 వేలు, మూడవ బహుమతి రూ.8 వేలు, నాల్గవ బహుమతి రూ.5 వేలు, ఐదవ బహుమతి రూ.3 వేల, ఆరవ బహుమతి రూ.2 వేలు ప్రదానం చేస్తామన్నారు. కబడ్డీ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 2000 సంవత్సరం తర్వాత జన్మించిన వారై, 70 కిలోల బరువు ఉండాలన్నారు. ప్రవేశ రుసుం రూ.300 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 8143749113, 8500301997 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

ప్రవీణ్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

వెలుగోడు : తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం చిలుకూరు గ్రామంలో జడ్పిటిసి మన్యం సీనయ్య కుర్చీపై మూత్రం పోసిన ప్రవీణ్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామదాసు డిమాండ్ చేశారు. గురువారం వెలుగోడులోని సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నా నిత్యం ఎక్కడో ఒకచోట దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళితులను చైతన్య పరుస్తూ ఉద్యమాలు పోరాటాలు చేస్తామన్నారు. వెంకటయ్య, నాగమోహన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డికి మద్దతుగా ఆళ్లగడ్డ ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ సిరిగిరి రామిరెడ్డి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, సచివాలయాల్లో ప్రచారం. నిర్వహించారు. పట్టభద్రులు మొదటి ప్రాధాన్య ఓటును రవీంద్రారెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు చిట్టిబాబు, యశ్వంత్ రెడ్డి,శ్రీనివాసులు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరు

ఆళ్లగడ్డ : మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం అభివృద్ధికి రూ. 58 లక్షల 50 వేల నిధులు మంజూరయ్యాయి. గురువారం వేణుగోపాల స్వామి దేవస్థానం వద్ద ఈవో సాయి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో దేవదాయ ఇన్స్పెక్టర్ హరిచంద్రా రెడ్డి, దేవస్థానం చైర్మన్ రాజారెడ్డి, వీఆర్వో సంజీవరాయుడు, ఆర్ఐ ప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం

- సమస్యలపై సర్పంచుల ఆగ్రహం

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ సరోజినీ వర్ధినియ అధ్యక్షతన గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. ఈ సమావేశానికి జడ్పిటిసి జి.జ్యోతి రామలింగేశ్వర రెడ్డి, ఎంపీడీవో సుమిత్రమ్మ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. అధికారులు ప్రగతి నివేదిక చదివి వినిపిస్తున్న సమయంలో సర్పంచులు ఒక్కసారిగా తీవ్ర ఆగ్రహం వ్యక్త పరిచారు. ప్రతిసారి సమావేశంలో టీ, బిస్కెట్ ఇచ్చి ఉపన్యాసాలు ఇస్తారు తప్ప గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఏ మాత్రం కృషి జరగడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తపరిచారు. గ్రామాలలో ప్రజలు సమస్యల పట్ల సర్పంచులను నిలదీస్తున్నారని, వాటిని ఫేస్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. లైట్లు, తాగునీరు, బోర్లు, రోడ్లు తదితర సమస్యల పట్ల నిలదీస్తున్నారని వారు చెప్పారు. ఇదివరకు పెట్టిన ఖర్చుల నిధులు ఇప్పటికి రాలేదని, గతంలో వచ్చిన నిధులు కరెంట్ బిల్లు ద్వారా సగం వెనక్కి కట్టించుకున్నారని, మిగిలిన అమౌంట్ సిఎం జగన్ లాగేశారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. మా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వారు విన్నవించారు. బానకచర్ల సర్పంచ్ ఆవుల జయసుధ మాట్లాడుతూ కొత్త బానకచెర్ల, పాత బానకచర్ల, గుండాలన్నట్టు గ్రామాలకు సంబంధించి యూపీ స్కూల్ ఉందని, దానిని జడ్పీహెచ్ హైస్కూల్‌గా చేయాలని, హిందూ, క్రైస్తవులకు స్మశాన వాటికకు స్థలం చూపించాలని, జల జీవన్ మిషన్ కింద కాంట్రాక్టర్ ఎమ్మెల్యే గడపగడప ప్రోగ్రాంలో భూమి పూజ చేసినప్పటికీ ఇంతవరకు చేయలేదని, వెంటనే పనులు చేయాలన్నారు. గ్రామంలో ఖాళీగా ఉన్న మహిళా పోలీస్ పోస్టును భర్తీ చేయాలని ఎంపీపీకి విన్నవించారు. ఎర్ర గూడూరు గ్రామ సర్పంచ్ మంగమ్మ బాయ్ మాట్లాడుతూ రానున్న వేసవిలో గ్రామానికి తాగునీటి సమస్య ఏర్పడుతుందని, ఎస్సార్ఎంసి కాలువలో నీరు ఉండదని, సమస్యను ముందస్తుగా పరిష్కరించేందుకు ఆర్డబ్ల్యూఎస్ వారు చర్యలు చేపట్టాలని కోరారు. వేంపెంట సర్పంచి మాణిక్యం మాట్లాడుతూ భానుముక్కల టర్నింగ్ నుండి వేంపెంట వరకు బిటి రోడ్డు వేయాలని, గ్రామంలో సిసి రోడ్లు వేయాలని, రెండు ట్రాన్స్ఫారాలు కావాలని తెలిపారు. ఇదివరకు పెట్టిన ఖర్చులకు నేటికీ బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిట్ట కందాల సర్పంచ్ చింతల నారాయణ సమస్యలకు పరిష్కారం చూపలేని అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి బయటికి వెళ్లిపోయారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, ఏవో పనిశ్వర్ రెడ్డి, ఏపిఎం అనురాధ, ఈసీ రమేష్ నాయుడు, వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, కొండా వరలక్ష్మి, ఎంపీటీసీలు బషీర్ అహ్మద్, సురేష్, బి నాగ లక్ష్మమ్మ, రమాదేవి, దర్గా బాయ్, కో ఆప్షన్ నెంబర్ ముర్తుజా అలీ, సర్పంచులు వరప్రసాదరావు, మౌలాలి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులను నిలదీసిన సర్పంచ్ ఆవుల జయసుధ

రికార్డులను పరిశీలిస్తున్న సిడిపిఓ

అంగన్‌వాడీ కార్యకర్తలకు మెమో జారీ

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని కొండమాయపల్లి, ఆర్.కొత్తూరు, మాచినేనిపల్లి గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలకు మెమోలు జారీ చేసినట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ తేజేశ్వని తెలిపారు. గురువారం మండలంలోని ఆర్.కొత్తూరు, మాచినేనిపల్లి, కొండ మాయపల్లి గ్రామాల అంగన్వాడి కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు కేంద్రాలలో గ్రోత్, మెనూలకు సంబంధించిన రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు మెమోలు జారీ చేశామన్నారు. ఆమె వెంట సూపర్వైజర్ లక్ష్మీదేవి ఉన్నారు.

చిలకలూరులో పార్వేట ఉత్సవాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని చిలకలూరు గ్రామంలో గురువారం అహెూబిలం లక్ష్మీ నరసింహస్వామి పార్వేట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవ పల్లకి గ్రామం పొలిమేరలకు చేరుకోగానే గ్రామ ప్రజలు, పెద్దలు, అధికారులు మంగళ వాయిద్యాలతో ఆహ్వానించారు. ఆనవాయితీ ప్రకారము తెలుపులపై కొలువుదీర్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (తిరుపతి రీజినల్ కోడింగ్ సెంటర్) డి.మల్లికార్జున గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ల్యాబ్‌ను ప్రారంభించి మార్కెట్లో లభ్యమయ్యే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను వాటి నాణ్యతను పరీక్షిస్తామన్నారు. రైతులకు నాణ్యమైన, స్వచ్ఛమైన వ్యవసాయ వనరులు అందుబాటులో ఉంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం ల్యాబ్‌కు సరఫరా చేసిన వివిధ పరికరాలు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ, సాంకేతిక వ్యవసాయ అధికారి జి.నరేంద్రా రెడ్డి, ఏఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలోని డాక్టర్ వైయస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రాంతీయ కోడింగ్ కేంద్రం వ్యవసాయ ఉపసంచాలకులు మల్లికార్జునయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అగ్రి ల్యాబ్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం విత్తన మరియు రసాయనిక ఎరువుల నాణ్యతను పరీక్షించే పరికరాలను, వాటి పనితీరును పరిశీలించారు. అగ్రి ల్యాబ్ సిబ్బందికి సలహాలు మరియు నాణ్యత ప్రమాణాల గురించి సూచనలు ఇచ్చారు. ఆళ్లగడ్డ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి, అగ్రీ ల్యాబ్ అఫీషియల్ అనలిస్టు నాగేంద్ర ప్రసాద్, జూనియర్ అనలిష్టులు రేవతి, నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

19న పొట్టేళ్ల పోట్లాట పోటీలు

పగిడ్యాల : శివరాత్రి పండగ సందర్భంగా పగిడ్యాల గ్రామంలో ఈ నెల 19న పొట్టేళ్ల పోట్లాట పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ విజేతలకు మొదటి బహుమతి రూ.10 వేలు, రెండవ బహుమతి రూ.8 వేలు, మూడవ బహుమతి రూ.5 వేలు, నాల్గవ బహుమతి రూ.3 వేలు అందజేస్తామన్నారు. ఈ పోటీలో పాల్గొనే యజమానులు రూ.100 ప్రవేశ రుసుం చెల్లించి, 91545448576 నంబరుకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలన్నారు.

భక్తులు అటవీశాఖ నియమాలు పాటించాలి

బండి ఆత్మకూర్ : మహాశివరాత్రి సందర్భంగా నల్లమల్ల అభయారణ్యంలో వెలిసిన బ్రహ్మేశ్వరం, ఓంకారం క్షేత్రాలకు కాలినడకన వెళ్లే భక్తులు అటవీశాఖ నియమాలను పాటించాలని అటవీశాఖ అధికారి నజీర్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ అడవిలోకి ఎలాంటి మండే వస్తువులు తీసుకువెళ్ళరాదని, ప్లాస్టిక్ సామాన్లు, కవర్లు తీసుకువెళ్లొద్దని చెప్పారు. ధూమపానం చేయరాదన్నారు. అధికారులు తనిఖీలు చేస్తున్నప్పుడు భక్తులు సహకరించాలని కోరారు. రాత్రి సమయాల్లో క్రూర జంతువులు నడకదారిలోకి వస్తాయని, ప్రమాదాలను పసిగట్టి గుంపులుగా వెళ్లాలని సూచించారు. అడవి సంపదకు, వన్యప్రాణులకు ఎలాంటి హాని చేయరాదని తెలిపారు.

19న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

బేతంచర్ల : మహాశివరాత్రిని పురస్కరించుకొని బేతంచెర్ల మండలం ఎంబాయి గ్రామం శివారులో వెలసిన భోగేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో ఈనెల 19న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ యుగంధర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.10 వేలు, రెండవ బహుమతి రూ.8 వేలు, మూడవ బహుమతి రూ.6 వేలు, నాలుగో బహుమతి రూ.4 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా శ్రీ కృష్ణదేవరాయల జయంతి

బేతంచర్ల : దేశభాషలందు తెలుగు లెస్స అని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన శ్రీకృష్ణదేవరాయలు 552వ జయంతి వేడుకలు గురుఆరం బేతంచర్ల పాత బస్టాండ్‌లో ఘనంగా నిర్వహించారు. బలిజ సంఘం నాయకులు కష్టుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లలర్పించారు. కార్యక్రమంలో హరి, శ్రీనివాసులు, నాగేష్, చంద్రశేఖర్, మధు, వెంకటేశ్వర్లు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు

శ్రీశైలం : మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో స్వామి అమ్మవారిని దర్శించుకునేందుకు నాలుగు రకాల దర్శనం క్యూ లైన్‌లను ఏర్పాటు చేసినట్లు ఇఒ లవన్న తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉచిత, శీఘ్రం, అతి శీఘ్రం, వీటితోపాటు శివ దీక్ష శివ స్వాములకు ప్రత్యేక క్యూలైన్, పాదయాత్రగా వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 11 రోజుల పాటు ఆర్జిత సేవలు నిలుపుదల చేశామని, అలంకార దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- మరొకరి పరిస్థితి విషమం

బనగానపల్లె : మండలంలోని క్రిష్ణగిరి గ్రామ సమీపంలో మోటార్ సైకిల్‌ను ఆటో ఢీకొనడంతో వడ్డే మనోహర్ (18) అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాలు.. గురువారం రాత్రి బనగానపల్లె పట్టణంలోని తెలుగు పేటకు చెందిన వడ్డె రాముడు కుమారుడు వడ్డే మనోహర్, సుబ్బయ్యలు జాతర పత్రికలను తీసుకొని బంధువుల ఇంటి వద్ద ఇచ్చి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో కృష్ణగిరి గ్రామ సమీపంలో మోటార్ సైకిల్‌ను ఆటో ఢీకొంది. దీంతో వడ్డే మనోహర్(18) అక్కడికక్కడే మృతి చెందాడు. సుబ్బయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. సుబ్బయ్యను బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంఘటన స్థలానికి ఎస్సై రామిరెడ్డి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేశారు.

పిడిఎస్‌యు డివిజన్ కమిటీ ఎన్నిక

నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని జంపాల చంద్రశేఖర్ భవన్ (బసిరెడ్డి జూనియర్ కాలేజ్)లో గురువారం పిడిఎస్‌యు డివిజన్ మహాసభ జరిగింది. ఈ సభకు నాయకులు మద్రిస్వామి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఆది హాజరై మాట్లాడారు. అనంతరం నూతన డివిజన్ అధ్యక్షుడుగా ఎస్.సాయిప్రకాష్, కార్యదర్శిగా పి.మద్రిస్వామి, ఉపాధ్యక్షుడుగా గణేష్, సహాయ కార్యదర్శిగా శ్రీరామ్, కోశాధికారిగా జగదీష్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు మజీద్‌మియ్యా, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు రాంబాబు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు అర్లప్ప, మహిళా సంఘం నాయకురాలు చురిబి, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ఉయ్యాలవాడ : మండలంలోని రూపనగుడి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని ఎపిఎం శేఖర్ గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఇందిరమ్మ, ఆయా పద్మావతి, సిసి గంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్న ఎపిఎం